కృష్ణదేవరాయుల పాలన తలపిస్తున్న జగన్ పరిపాలన: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర- పులివెందుల: శ్రీకృష్ణదేవరాయులకు ఆదర్శంగా జగన్ పరిపాలన సాగుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కొనియాడారు. పులివెందుల పట్టణంలో కృష్ణదేవరాయుల జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక పాత పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన కృష్ణదేవ రాయుల విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరా యుల పాలనలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకు న్నారన్నా రు. ఇదే తరహాలో ముఖ్యమంత్రి జగన్ కూడా అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ లబ్ది చేకూరే విధంగా పాలన సాగిస్తున్నా రన్నారు. ముఖ్య మంగా వ్యవసాయ రంగంలో రైతులను ఆదుకోవడంలో జగన్ సఫలీకృతుల య్యారన్నారు. ఇక వ్యాపార, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థులు, మహిళలు, కార్మికులను ఆదుకోవడంలో -2లో



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 18, జనవరి 2024 | 8 పేజీలు

జిల్లాకే తలమానికంగా...

క్రికెట్ స్టేడియం అభివృద్ధి

డబుల్ లైన్ తారు రోడ్డు ప్రారంభంలో కలెక్టర్ గిరీష, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాకే తలమానికంగా క్రికెట్ స్టేడియంను అభివృద్ధి చేస్తున్నామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషా లు పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణ సమీపంలోని నక్కావాండ్లపల్లె దగ్గర నిర్మితమైన వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియం కు ఆర్ కె టి రహదారి నుంచి రూ. 1.19 కోట్ల నిధులతో నిర్మాణాలు పూర్తి చేసుకున్న డబుల్ లైన్ తారు రోడ్డు ప్రారంభంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కుడా వైస్ చైర్మన్ వైవి నందన్ తదితర ప్రజా ప్రతినిధులతో కలిసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష లు ప్రారంబించారు. కార్య క్రమానికి విచ్చేసిన ఎంఎల్ఏ, జిల్లా కలెక్టర్ లకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. త్వరితగతిన స్టేడియం నిర్మాణాలు పూర్తి...: గ్యాలరీ,వాకింగ్ ట్రాక్, ప్రహరీ గోడ తదితర నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు అధికారులను, గుత్తేదారులును ఆదేశించారు. డబుల్ లైన్ తారు రోడ్డు ప్రారంభం అనంతరం స్టేడియం ను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్న ఈ స్టేడియంలో రంజీ స్థాయి క్రికెట్ పోటీలు,ఇతర క్రీడలు నిర్వహించుకునేందుకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. అంతర్జాయ ప్రమాణాలతో పిచ్ ఏర్పాటు, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా మైదానంలో షటిల్,వాలీబాల్, టెన్నిస్,బాస్కెట్ బాల్ కోర్టులను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పచ్చదనం పెంపొందడానికి చర్యలుచేపట్టా మన్నారు. గ్రామీణ క్రీడాకారులకు వరంగా -2లో

జనరంజక పాలనలో సంక్షేమ పథకాల వెల్లువ

డిప్యూటీ సీఎం అంజాద్ బాష

విశాలాంధ్ర-కడప కార్పోరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అవ్వ తాత ముఖంలో చిరునవ్వు చూడాలని ప్రతినెల ఒకటో తేదీ ఉదయాన్నే తెల్లవారుజామునే ఇంటి తలుపుతట్టి వృద్ధాప్య పెన్షన్ అందజేస్తున్నామని, జనరంజక పాలనలో సంక్షేమ పథకాల వెల్లువని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి అంజాద్ బాష అన్నారు. బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...46 వ డివిజన్ఎం. వి. శ్రీదేవి, ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రి నగర్ పరిధిలోని డిఎం అండ్ హెచ్ ఓ వీధి, సమీపంలోని పలు వీధులు, ప్రాంతాలను సందర్శిం చారు. తొలుత సాయిబాబా స్కూల్ వద్ద నుండి ప్రారంభించారు. 148 వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు 46 డివిజన్ పరిధిలోని కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు పూలమాల లతో, బాణసంచాతో ఘనంగా సాదర స్వాగతం పలికారు.పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కొరకు నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు -4లో

దొరికినకాడికి దండుకో..!

- పేకాట కేసులో రూ.2లక్షలు నొక్కేసిన వైనం
- సెటిల్‌మెంట్లలో చేతివాటం
- జిల్లా ఎస్పీ దృష్టి సారిస్తే ప్రయోజనం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఓ వైపు సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉన్నప్పటికీ జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో అవినీతికి తెరలేపుతూ అక్రమార్జన దిశగా సదరు అధికారులు అడుగులు వేస్తున్న వైనం చర్చనీయాంశంగా మారుతోంది. సమాజం లో శాంతిభద్రతలను కాపాడడం, ప్రజల మాన ప్రాణాలను, ఆస్తులను రక్షించడం పోలీసు శాఖ విధి. అలాగే అసాంఘీక కార్యకలాపాలను కూడా పూర్తిగా తుదముట్టించడం వీరి విధులలో మరో ముఖ్యమైన అంశం. అయితే అసాంఘీక కార్యకలాపాలను ఆదాయ వనరుగా మార్చుకొని ధనార్జనకు పాల్పడుతున్న వారిపై చట్టపర చర్యలు మృగ్యం కావడంతో తమ చేతివాటాన్ని కొందరు నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారని చెప్పవచ్చు. జమ్మలమడుగు పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని ఓ పోలీసుస్టేషన్ అవినీతికి అడ్డాగా మారిందన్న ఆరోపణలు బలంగా వున్నాయి. ఈ స్టేషన్‌లో సివిల్ సమస్యలు సైతం సెటిల్‌మెంట్లకు నోచుకుంటున్నాయన్న ప్రచారం బలంగా ఉంది. రక్షక భటులుగా పిలువబడే పోలీసు వ్యవస్థలో చాలామటుకు అవినీతి బలపడిం దని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పోలీసు శాఖలో విధుల్లో చేరింది మొదలు అడ్డగోలుగా అక్రమార్జనకు తెరతీస్తున్న కొంత మంది అధికారుల సాక్షిగా నేడు పోలీసు వ్యవస్థపై సామాన్య ప్రజలలో విశ్వాసం సన్న గిల్లిందని చెప్పక తప్పదు. ఇదంతా చెప్పాల్సి వస్తోం దంటే..సబ్ డివిజన్ పరిధిలోని ఓ పోలీసు స్టేషన్ అధికారి అక్రమార్జనలో రాటుదేలి పోయా రన్న గుసగుసలు ఆ శాఖ లోనే వినిపిస్తుం డడం ఇందుకు తార్కాణం. సదరు పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ గ్రామ సరిహద్దుల్లో గత డిసెంబర్ మాసంలో ప్రొద్దుటూరుకు చెందిన ఓ వ్యక్తి ఆధ్వర్యంలో సుమారు 14 మంది పేకాట జూదం ఆడుతున్న సమాచా రాన్ని అందుకున్న పోలీసులు సదరు జూద కేంద్రంపై దాడి చేశారు. అయితే ఈ ఘటనలో 7 మంది జూదరులు తప్పించుకున్నట్లు సమాచారం. అయితే మరో 7 మందిని అరెస్టు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో రూ. 2.70లక్షల నగదు, ద్విచక్రవాహనాలు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అయితే కేసులో రూ. 40వేలు మాత్రమే చూపించి మిగతా మొత్తంలో కొంత మంది క్రింది స్థాయి సిబ్బందికి సుమారు రూ. 2వేలు వంతున పంపిణీ చేసినట్లు సమాచారం. జూదరుల వాహనాలు, సెల్‌ఫోన్లను తిరిగి వారికి ఇచ్చేందుకు గాను రూ. 40వేలు స్వీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఓ రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన వాహనంతో పాటు చోదకుడిని కూడా మార్చడం ద్వారా సుమారు రూ. 60వేలు పుచ్చుకున్నట్లు సమాచారం. పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించే ఆర్థిక, భూ లావాదేవీల వ్యవహారాల్లో కూడా సదరు అధికారి చేతివాటం ప్రదర్శించి సెటిల్‌మెంట్లు చేస్తారన్న అపప్రద మూటగట్టుకున్నారు. రమారమి సదరు అధికారి నెలకు సగటున రూ. 5లక్షల మేర సంపాదించడమే లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు ఆ శాఖలోనే విశేషంగా చర్చించుకోవడం కనిపిస్తోంది. ఇదే సబ్‌డివిజన్ పరిధిలోని ఎర్రగుంట్ల పోలీసు స్టేషన్‌పై ఏసీబీ అధికారులు దాడులు చేసి సీఐను రిమాండ్‌కు తరలించిన వైనం ఉన్నప్పటికీ ఆ శాఖలో కొంతమంది మాత్రం జంకు బొంకు లేకుండా వ్యవహరిస్తున్న తీరు ఏసీబీ శాఖ గమనించాల్సి ఉంది. అవినీతి, విధుల్లో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించరన్న ఖ్యాతి పొందిన జిల్లా పోలీసు ఉన్నతాధికారి సిద్దార్థ కౌశల్ జమ్మలమడుగు పోలీసు సబ్ డివిజన్ పరధిలో చేతివాటం ప్రదర్శిస్తున్న అధికారులపై కొరడా ఝులిపిం చాలని పలువురు ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – రాజంపేట : కడప, అన్నమయ్య జిల్లాలకు సంబం ధించిన ఈడిగ కులస్థుల కు వివిధ రూపాలలో సహాయం అందిస్తున్న గౌడన్నకు చేయూత కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ మన్నెం రామ్మోహన్ గౌడ్ అధ్యక్షతన బుధవారం రాజంపేటలో ఈడిగ సంఘం క్యాలెండర్, గౌడన్నకి చేయూత (2024) ను ఆవిష్కరించడం జరిగింది. గత మూడు సంవత్సరా లుగా ఉమ్మడి కడప జిల్లా లోని ఈడిగ కులస్తులకు,విద్య, వైద్యం మరియు ఉపాధి కల్పన కొరకు తమవంతు ఆర్థిక సహాయ సహకారం అందించడం జరిగిందని ఇకముందు కూడా కడప, అన్నమయ్య జిల్లాల్లోని పేద ఈడిగ కులస్తులకు చేయూతను అందించుటకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటా మని గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ గౌడ్ మరియు ఉపాధ్యక్షులు కంపరాజు కొండయ్య గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గేవా అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, ట్రెజరర్ వీరబల్లె భువనేశ్వర్ గౌడ్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ బండారు రెడ్డిశేఖర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి దొంతా సురేష్ గౌడ్ మరియు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుంది

విశాలాంధ్ర – చెన్నూరు : దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి పీసీసీ పగ్గాలు చేపట్టడంతో కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో పూర్వ వైభవం వస్తుందని అందుకు అందరం కృషి చేస్తామని కమలాపురం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చెన్నూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పిసిసి పగ్గాలు చేపట్టినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని పేర్కొన్నారు. అప్పుడు పాదయాత్ర చేపట్టి ముఖ్యమంత్రి అయ్యారని, అలాగే ఆయన కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి కూడా కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఇతర పార్టీలకు వెళ్లిన సీనియర్ నాయకులు అందరూ మరల కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని పార్టీకి పూర్వవైభవం వస్తుందని అందుకోసం ప్రతి ఒక్కరం శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని షర్మిల రాక ఎంతో అవసరం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం తథ్యమని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఫోటోగ్రఫీలో డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ విద్యార్థికి అవార్డ్

విశాలాంధ్ర–కడప వైవీయూ : కె.యల్ యూనివర్సిటీ (విజయవాడ) లో ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు 3 రోజు లు పాటు జరిగిన యువజన సర్వీసుల శాఖ రాష్ట్ర యువజనోత్సవాలలో ఆంధ్ర ప్రదేశ్ డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీ సెస్ వారు నిర్వహించిన యువ -2024 ఆంధ్రప్రదేశ్ స్టేట్ యూత్ ఫెస్టివల్ లో ఫోటోగ్రఫీ కాంపిటీ షన్‌లో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చ ర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ నాలుగో సంవత్సరం ఫోటోగ్రఫీ విభాగంలో చదువుతున్న విద్యార్థి జి.విల్సన్‌కు తృతీయ బహుమతి లభించింది. ఈ బహుమతిని కే శారదా దేవి ఐఏఎస్ (కమిషనర్ ఆఫ్ యూత్ సర్వీసెస్ ఎండీ-ఏపీ స్టెప్ గవ్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. స్టేట్ లెవల్ లో మన యూనివర్సిటీ విద్యార్థి కి ఫోటోగ్రఫీ లో తృతీయ బహుమతి రావ డం పట్ల యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫొటోగ్రఫీ కోఆర్డినేటర్ డాక్టర్ సంపత్ కుమార్ విద్యార్థిని అభినందించారు.

.. జగన్ పరిపాలన

(మొదటి పేజీ తరువాయి) ఆశించిన ఫలితం సాధించారన్నారు. మరోమారు జగన్ ముఖ్య మంత్రిగా పగ్గాలు చేపడితే ఇదే తరహాలో పాలన ఉంటుందని తెలి పారు. సంక్షేమ పథకాలలో అన్ని వర్గాలు సంతృప్తి చెందారని అందుకే జగన్ మరోసారి ముఖ్య మంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా నాటుకుపోయిందన్నారు. కావున రాష్ట్ర సుభిక్షం కోసం జగన్‌ను మరోసారి ముఖ్య మంత్రిని చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

దావోస్ సదస్సుకు సీఎం జగన్ వెళ్లకపోవడం ఆంతర్యమేమిటో: ఏఐటియుసి

విశాలాంధ్ర–వేంపల్లె: ఐదేళ్లకొకసారి ఆర్థిక అం శాలపై నిర్వహించే దావోస్ లో జరుగుతున్న సదస్సుకు ముఖ్యమంత్రి జగన్‌తో పాటు పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథరెడ్డిలు వెళ్లకపోవడంలో ఆంతర్య మేమిటని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి బాదుల్లా ప్రశ్నించారు. వేం పల్లె లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ ప్రపంచ దేశాలు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు పోటీపడి దావోస్‌లో జరిగే ఆర్థిక వేదికలో పాల్గొనేం దుకు తహతహలాడి పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తుంటే సీఎం, మంత్రిలు వెళ్లకుండా సదస్సు పట్ల నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు. పొరుగున ఉన్న తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు పాల్గొని పెట్టుబడులు తీసుకొస్తుం టే సీఎం వెళ్లకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో అభ్యర్థు ల ఎంపిక ప్రక్రియలో ఉన్న శ్రద్ధ సదస్సుకు వెళ్లేందుకు ఆసక్తి కనబరచకపోవడం శోచనీయమ న్నారు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాల కు వెళుతుంటే వాటిని నివారించలేక పోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మద్దిలేటి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బళ్లారపు ఆంజనేయులు, రామాంజనేయులు, కోశాధికారి దస్తగిరి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే డా.సుధీర్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : అర్హులం దరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. పురపాలిక పరిధిలోని 4వ వార్డులో బుధవారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ కల్లూరు సునీత, వార్డు పర్యవేక్షకులు కల్లూరు చంద్ర ఓబుల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. నాయ కులకు బాణా సంచా పేలుళ్లు, పూలవర్షం కురిపిస్తూ శ్రేణులు ఘనస్వాగ తం పలికారు. దుశ్శాలువలు, పూలమాల లతో నేతలను సత్కరిం చారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆప్యా యంగా పలుకరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్న విధానాన్ని అడిగి తెలుసు కున్నారు. గత ప్రభుత్వ పనితీరుకు ప్రస్తుత ప్రభుత్వ విధానా లపై ప్రశ్నలు సంధించి ప్రజల నుండి సంతృప్తిక ర సమా ధానాలను ఆల కించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లా డుతూ పార్టీ లు, వర్గా లు, కులమ తాలకు అతీ తంగా అర్హు లైన పేద లం దరికీ ప్రభు త్వ ఫలాలు అందజే స్తూ వారి ఆర్థికాభివృద్ధికి సీఎం జగన్ తోడ్పాటు నందిస్తు న్నారని పేర్కొన్నా రు. ప్రజా సంక్షేమం, అభి వృద్ధికి సమాన ప్రాధా న్యత నిస్తూ జగనన్న పాలన సాగిస్తు న్నారని గుర్తు చేశారు. పట్టణ పరిధిలో అనేక అభి వృద్ధి పనులు చేపట్టిన ఘనత తమకే దక్కుతుం దన్నారు. ప్రజల మౌలిక వసతుల కల్పన కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నా మని ఆయన వివరిం చారు. జరుగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడం ద్వారా ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్, ఎమ్మెల్యేగా తనకు మరో అవకాశం కల్పిం చాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్య, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్రికెట్ స్టేడియం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి) ఈ స్టేడియం మారనుం దన్నారు. సకల సౌకర్యాలను కల్పించి క్రీడా విలేజ్ గా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, ఏపీ ఐ ఐ సి సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ ప్రభావతమ్మ, తిరుపాల్ నాయుడు, ఎంపీటీసీ రామచంద్రా రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, వెంకట్రామిరెడ్డి, కొలిమి చాన్ బాష, గౌస్ ఖాన్, అల్తాఫ్, ఆసిఫ్ అలీ ఖాన్, జాకీర్, సాదిక్ అలీ, ఫయాజ్ అహమ్మద్, మురికినాటి వెంకట్రామిరెడ్డి, రఘు నాథ రెడ్డి, రౌనక్, రియాజ్, అన్నా సలీం, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,జానం రవీంద్ర యాదవ్, జయన్న నాయక్, భాస్కర్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, పట్టణ జె సి ఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్, జనత బషీర్, సుబ్రమణ్యం, శివారెడ్డి, రూకా మల్ రెడ్డి,వాటం కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, శివయ్య నాయుడు,కుప్పయ్య నాయుడు,శివాజి నాయుడు, కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, హజరత్ ఖాదర్ వలీ, యువజన విభాగం అధ్యక్షుడు కొత్తపల్లి ఇంతియాజ్, నవాజ్ క్రిష్, జావీద్, అమీర్,యూసుఫ్, ఇర్షాద్,ఇస్లాం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు నోటీసులు ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం - సిపిఐ



విశాలాంధ్ర – రైల్వేకోడూరు : న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్ వాడి కార్యకర్తలకు, హెల్పర్లకు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శన మని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు టి రాధాకృష్ణ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జె చిన్నయ్య ఆగ్రహ వ్యక్తం చేశారు.బుధవారం సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి డి. రాజ శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన సమా వేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నిరవధిక సమ్మె చేపట్టి 37 రోజులకు చేరుకున్నా ప్రభుత్వ యంత్రాంగం నిర్ల క్ష్యంగా వ్యవహరించడం దారుణ మన్నారు. విధుల కు హాజరు కాకపోతే ఎస్మా ప్రకారం శిక్షిస్తామని, ఉద్యో గాల నుంచి తొలగించి కొత్త వారిని నియమిస్తామని మం త్రి బొత్స సత్యనారా యణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి బెదిరింపులకు దిగడం తగదన్నారు. గత ప్రభుత్వా నికి పట్టిన గతే వైసిపి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఇప్పటి కైన రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞతతో వ్యవహరించి నిరవ ధిక సమ్మె విరమింప చేయడం మంచిదన్నారు.లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఎన్.యానాది తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు

విశాలాంధ్ర–పులివెందుల: సింహాద్రిపురం మండల పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగలను బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ రోషన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎస్పీ సిద్దార్థ, డిఎస్పీ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ మద్దిలేటి, సిబ్బంది సహకారంతో దొంగలను అరెస్టు చేయడంతో పాటు దొంగలించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సింహాద్రిపురం పంచాయతీకి చెందిన మామిళ్ల రామాంజనేయులు అలియాస్ అంకాలు, అయ్యర్ రాము అను ఇరువురు కలిసి ఈ నెల 11వ తేదీన కడపనాగయ్యపల్లి తోట వద్ద ఉన్న టీవీఎస్ ఎక్సెల్, అలాగే ఈ నెల 19వ తేదీన అగ్రహారం గ్రామ సమీపంలో మరో టీవీఎస్‌లు తీసుకెళ్లారు. ఈ విషయమై సదరు వాహన యజమానుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. విచారణలో భాగంగా రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి హిమకుంట్ల క్రాస్ వద్దకు వెళ్లామన్నారు. అక్కడ రామాంజనేయులు, రాము ఇరువురు టీవీఎస్ వాహనాలతో కనిపించారన్నారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వాహనాలను తీసుకెళ్లినట్లు వారు అంగీకరించిన మీదట వారిని అరెస్టు చేసి, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రజలు ఎవరైనా తోటల వద్దకు వాహనాలను తీసుకెళ్లినప్పుడు సైడిలాక్ వేయడం మరచిపో కూడదన్నారు. అదే విధంగా వాహన కనించేలా పార్కింగ్ చేసుకోవాలని ఆయన కోరారు.

రేపటి నుంచి కులగణన

విశాలాంధ్ర–లింగాల: లింగాల మండల వ్యాప్తంగా శుక్రవారం నుంచి కులగణన ప్రారంభమవుతుందని ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా కులగణన చేస్తారన్నారు. కొంత మంది ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి ఉన్నా కూడా వారు స్వగ్రామాలకు వచ్చి కులగణనలో పాల్గొనాలని ఆయన తెలియజేశారు. ఇతర ప్రాంతాలలో ఉన్న వారికి కూడా కులగణన విషయం ప్రజలు తెలియజేయాలన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచులు కులగనణ కార్యక్రమం విజయవంతమయ్యేలా సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సిఐ తులసీరామ్

విశాలాంధ్ర–రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి నాలుగు మండలాల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తులసీరామ్ బుధవారం తమ కార్యాలయంలో విశాలాంధ్ర నూతన క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ నిరంతరం ప్రజల సేవ చేస్తూ సైనికుల పాత్రికేయులు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. మండలాల్లో సంక్రాంతి పండుగ ప్రజలు సంతోషంగా జరుపుకున్నారని ఆయన తెలిపారు.

జగన్ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యం

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్ అధికారంలోకి వచ్చి, పాలనరాహిత్యంతో అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. ద్వారకా నగర్‌లోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ జిల్లా పర్యటనల్లో వేసిన అభివృద్ధి, శిలాఫల కాలకే పరిమితి అయిందన్నారు. ఉక్కు పరిశ్రమ పూర్తి చేసి, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నట్లు, ఆర్భాటంగా రెండుసార్లు పరిశ్రమకు శంకుస్థాపనలు చేసి, పనులు చేయక నిరుద్యోగులను మోసం చేశారని చెప్పారు. అధికారం కోసం జగన్ ఆచరణకు అమలు కాని హామీలు, ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు. కమలాపురంలో టిడిపి అధినేత చంద్రబాబు నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను రక రకాల కారణాలు చూపి, తొలగించి లబ్ధిదారులను ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. జగన్ పాలనతో నిర్వీర్యం అయిన రాష్ట్ర పరిస్థితిని, ప్రజలకు వివరించేందుకే రా, కదలిరా పిలిపిచ్చారని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్దన్ రెడ్డి, శంకర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, కాసిం పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షులుగా షర్మిల నియామకంపై హర్షం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : పిసిసి అధ్యక్షులుగా షర్మిల నియమించటం చాలా సంతోషంగా ఉందన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటిసారిగా మహిళ పిసిసి అధ్యక్షురాలుగా షర్మిల నియమితులవటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ షర్మిల నియామకంపై అధ్యక్షురాలు వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పొలగిరి శివ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఆనంద్, ఎన్ఎస్‌యుఐ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి:ఎంఎల్ఏ

విశాలాంధ్ర-రాయచోటి:రాయచోటి పట్టణంలోని సుండుపల్లె రహదారి మార్గంలోని ఠాణా నుంచి రింగ్ రోడ్డు వరకు జరుగుచున్న నాలుగు వరుసల రహదారి పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఠాణా వద్ద నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు, డ్రైనేజీ,సెంట్రల్ లైటింగ్, పోల్ షిఫ్టింగ్ ,ఎన్ హెచ్ డ్రైన్, ఠాణావద్ద సిగ్నల్స్ తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తిచేయాలని అధికారులను శ్రీకాంత్ రెడ్డిఆదేశించారు.షిఫా ఆసుపత్రి ఎదురుగా కూడా డ్రైనేజీ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

షాదీఖానాను వినియోగంలోకి తీసుకువస్తాం: శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి:రాయచోటి పట్టణంలోని షాదీ ఖానా కు మరమ్మత్తులు చేపట్టి త్వరలో వినియోగంలోకి తీసుకువస్తామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపంలోని షాదీ ఖానా ను మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మున్సిపల్ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి అధికారులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. షాదీఖానా లోని గోడలు, కిటికీలు, స్లాబ్, టాయిలెట్లు తదితర విభాగాలును మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్,ఆర్ అండ్ బి డిఈ వెంకట సుబ్బయ్య, మున్సిపల్ డీఈ సుధాకర్ నాయక్, ఏఈ కృష్ణారెడ్డి, ఆర్అండ్‌బి ఏఈ గిరీశ్వర రావులతో చర్చించి మరమ్మత్తులుకు త్వరితగతిన ఎస్టిమేషన్లు ను తయారు చేయాలని సూచించారు. పేదలు,దిగువ,మధ్య తరగతి ప్రజల సౌకర్యార్థంగా షాదీఖానాను అభివృద్ధి చేస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, కొలిమి చాన్ బాష,అల్తాఫ్, ఆసిఫ్ అలీ ఖాన్, జాకీర్, సాదిక్ అలీ, ఫయాజ్ అహమ్మద్, రౌనక్,రియాజ్, అన్నా సలీం, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,జానం రవీంద్ర యాదవ్, జయన్న నాయక్, భాస్కర్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, పట్టణ జె సి ఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్, జనతా బషీర్, కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, హజరత్ ఖాదర్ వలీ, యువజన విభాగం అధ్యక్షుడు కొత్తపల్లి ఇంతియాజ్, నవాజ్ క్రిష్, జావీద్, అమీర్,యూసుఫ్, ఇర్షాద్,ఇస్లాం ఖాన్ పాల్గొన్నారు.

సహకార బ్యాంకు ద్వారా అందరికి రుణాలు:శెట్టిపల్లి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: తహసీల్దార్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనాన్ని బుధవారం మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, సోమిరెడ్డిపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి నూతన కమ్యూనిటి హాల్ భవనాన్ని ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలంలోని రైతులు పరపతి సంఘం ద్వారా అన్ని బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకే క్రాప్ లోన్లు, వాహన లోన్లు అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. సొంత భవనానికి నాబార్డ్ నిధులతో ఆప్కాబ్, డీసీసీ నిధులు రూ. 24లక్షలతో ఏర్పాటుచేయడం జరిగిందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజికవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి, జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, చౌదరవారిపల్లె సర్పంచ్ కృష్ణారెడ్డి, అనంతరెడ్డి పెద్దిరెడ్డి, మన్యం శంకర్‌రెడ్డి, వైకాపా నాయకులు రత్నకుమార్ యాదవ్, రాజానాయుడు, ఓబుల్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, ఉమాపతి, పాలరామిరెడ్డి, జోగయ్య, ప్రభాకర్‌రెడ్డి, సహకార పరపతి సంఘం కమిటి సభ్యులు, అధికారులు డాక్టర్ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యతరగతి ప్రజలకు వరంలా జగనన్న స్మార్ట్ టౌన్ షిప్

- అభివృద్ధి చెందిన పట్టణాలకు తీసిపోని విధంగా రాయచోటి పట్టణ అభివృద్ధి...

- రూ 9.70 కోట్లతో ఎం ఐ జి లే ఔట్- జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ కు నిర్మించిన డబుల్ లైన్ తారు రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:మధ్యతరగతి ప్రజలకు వరంలా జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ మారనుందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు పేర్కొన్నారు. పట్టణంలోని ఇంజినీరింగ్ కళాశాల వెనుకభాగంలోని బైపాస్ రోడ్డు నుంచి ఎం ఐ జి లే ఔట్- జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ కు రూ 9.70 కోట్ల నిధులతో నిర్మించిన డబుల్ లైన్ తారు రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కుడా వైస్ చైర్మన్ వైట నందన్ తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసిఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు మాట్లాడుతూ రాష్ట్ర పరిధిలో తక్కువ సంఖ్యలో జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లు తీసుకుంటే ఇందులో రాయచోటి ఒకటన్నారు. లబ్దిదారులకు ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందన్నారు. ఎం ఐ జి లే ఔట్ మొదటి ఫేజ్ లో 31.07 ఎకరాలు,రెండవ ఫేజ్ లో 21.35 ఎకరాల విస్తీర్ణంలో లే ఔట్ ను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. త్రాగునీటి వసతులు,వాకింగ్ ట్రాక్, నలభై అడుగుల రహదారులు, భూగర్భ డ్రైనేజీ, పార్క్ లు, విద్యుత్, ప్రహరీ గోడ తదితర అన్ని మౌలిక వసతులు కల్పించి సుందర లే ఔట్ గా తీర్చిదిద్దుతామన్నారు. 60 అడుగుల బిటి రోడ్డు,డ్రైనేజీ నిర్మాణాలను ఒకనెలలోపు పూర్తి చేయాలని అధికారులను వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్లు ఆవిష్కరించిన ఆర్టీసీ అన్నమయ్య జిల్లా ఆర్ఎం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం నందు నూతన విశాలాంధ్ర క్యాలెండర్లును అన్నమయ్య జిల్లా ఆర్ఎం పడగండ్ల రాము బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సేవలు ఆర్టీసీకి ఎంతో ఉపయోగపడుతున్నాయని నిరంతరం ప్రయాణికులు సంతోషంగా ఉండటమే మా ప్రధాన లక్ష్యం అని రోడ్డు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లకు సరైన శిక్షణ ఇస్తూ సంక్రాంతి పండుగ అన్ని ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం అన్ని వసతులు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు కార్యకర్తలుగా సైనికులుగా పనిచేస్తున్న పాత్రికేయులకు ఎల్లప్పుడూ మా వంతు సహాయం చేస్తామని ఆయన అన్నారు. ఇటువంటి సమస్యలు వచ్చిన ఆర్టీసీ సిబ్బంది ప్రజలకు అందు బాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బస్సులు లేక ప్రయాణీకుల అవస్థలు

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో ఆర్టీసి బస్సులు సమయపాలన పాటించక పోవడం వల్ల ప్రయాణికులు అటు ఉద్యోగస్తులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తున్నాయి.కానీ సమయపాలన పాటించకుండా బస్సు సర్వీస్‌లను ఒకే సమయంలో ఒక గంట సమయంలోనే వెంట వెంటనే సుమారు 5 కు పైగానే బస్ లను నడిపిస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు ఆర్టీసి యజమాన్యం బస్సులను సరిగ్గా సమయపాలన పాటించకుండా, నడిపించకుండా నష్ట నష్టాలలో ఉందని అనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తు ఉన్నారు. ఆర్టీసి బస్ చార్జీలను పెంచారు కానీ గాలివీడు మండల కేంద్రము నుండి సమయానికి అటు కదిరి కి గానీ రాయచోటి కి బస్ సర్వీస్‌లను నడిపించడం లేదనీ ప్రయాణికుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కావున ఇప్పటికైన ఆర్టీసి అధికారులు స్పందించి ప్రయాణికుల, విద్యార్థులను, ఉద్యోగస్తులను దృష్టిలో పెట్టుకొని అన్ని రాయచోటీ - గాలివీడు - కదిరి రూట్లలో బస్ సర్వీస్‌లను సమయపాలనతో బస్సులను నడపాలని కోరుతున్నారు.

సిసి రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధ లోని 39 వ వార్డు లో రూ.50 లక్షల అంచ నాలతో రోడ్డు విస్తరణ మరియు సిసి రోడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం అభివృద్ధిలో భాగంగా 39 వ వార్డులోని గాదిది కొట్టాల ప్రాంతంలో సుమారు 800 మీటర్ల రోడ్డు విస్తరణ మరియు సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. కొన్ని ఏళ్లుగా రోడ్డు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ఈ ప్రాంత ప్రజలు అసౌకర్యానికి గురయ్యారన్నారు. ఈ ప్రాంత ప్రజల అందరి అభిప్రాయం మేరకు రోడ్డు విస్తరణ పనులు చేపడతామని ప్రజలకు వ్యతిరేకంగా ఇలాంటి పనులు చేపట్టబోమని ఆయన తెలిపారు రోడ్డు విస్తరిస్తే అన్ని రకాలుగా వీధి అభివృద్ధి చెందుతుందని అలాగే దొరసాని పల్లె రోడ్డు నుండి బొల్లవరం రోడ్డు వరకు ఇలాంటి ఆటంకం లేకుండా ప్రయాణం కొనసాగు తుందన్నారు. ఈ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా నిరుపేదలు జీవిస్తున్నారని, ప్రోత్సహించే క్రమంలో ఇల్లు లేదా గుడిసె లో కొంత భాగం నిర్మించుకుని ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ బి. లక్ష్మిదేవి, పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లి మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలిలో శ్రీకృష్ణ దేవరాయలు జయంతి సందర్భం గా జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్య వీరులు అఖండ భారత చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు వారి అయంలో మన రాయలసీమ అభివృద్ధి పరంగా రతనాలసీమ చేసినటువంటి గొప్ప వ్యక్తిని నేటి యువత ఆయన ను స్ఫూర్తిదా యకంగా ప్రస్తుతం సమాజంలో రాజకీయ నాయ కులు, ప్రజాప్రతినిధులు, ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పూజారి వెంకటయ్య, మాజీ ఆర్మీ సంధ్యాల కృష్ణయ్య, గ్రామ అధ్యక్షులు చెన్నశెట్టి సుబ్బరామ, రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి దామోదర్ నాయుడు, దళితనాయకులు వీరనాగయ్య, మైనార్టీ నాయకులు ఛాన్ భాష, కృష్ణా నాయక్, చంద్రప్పనాయుడు, స్థానికులు, చుట్టుపక్కల గ్రామస్థులు, మండల వ్యాప్తంగా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అధిష్ఠానం ఆదేశిస్తే బద్వేల్ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తా

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : బద్వేల్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తానని ముత్యాల పార్థసారథి పేర్కొన్నారు. బుధవారం ఆయన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజవర్గంలో బంధుత్వం కలిగిన ఏకైక రాజకీయ కుటుంబం అని పేర్కొన్నారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు కష్టపడి పార్టీ బలోపేతానికి ఎన్నో త్యాగాలకు సిద్ధమయ్యామన్నారు. విజయమ్మ, రితేష్ రెడ్డి అధిష్టానానికి నా పేరును గతంలో అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారన్నారు. 2024లో అధిష్టానం నా పేరు ఆదేశిస్తే గెలుపు నల్లేరుపై నడకన్నారు. మాల సామాజిక వర్గం నుండి 2024 బద్వేల్ నియోజకవర్గం అభ్యర్థిగా నా పేరును అధిష్టానం ప్రకటించాలని ముత్యాల పార్థసారథి కోరారు.

.. సంక్షేమ పథకాల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి) అవ్వతాతల గురించి ఆలోచన చేయలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వ తాత ముఖంలో చిరునవ్వు చూడాలని ప్రతినెల ఒకటో తేదీ ఉదయాన్నే తెల్లవారుజామునే ఇంటి తలుపుతట్టి వృద్ధాప్య పెన్షన్ అంద జేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రా రెడ్డి, 46 వ డివిజన్ కార్పొరేటర్ ఎంవి శ్రీదేవి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఇబ్రహీం మియా, మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, ఇతర కార్పొరేటర్లు త్యాగరాజు, యువ నాయకులు ఉమైర్, నాయకులు రామ్మోహన్ రెడ్డి, మున్నా, అబ్దుల్ రౌఫ్, సంపత్, మహిళా నాయకురాల్లు టివి సుబ్బమ్మ, మరియులు, నసీమ సుల్తానా,మౌలాని, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో త్వరితగతిన కనీస సౌకర్యా లు కల్పించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలపై తహసిల్దార్ లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్, నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమ య్య జిల్లాలో మొత్తం 1607 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఈ నెల 26 వ తేదీ లోపల అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యా లు కల్పించాలన్నారు. ఇందులో ముఖ్యంగా ర్యాంపులు, టాయిలెట్స్ త్రాగు నీరు, నీటి వసతితో కూడిన మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, లైటింగ్ వంటి అన్ని వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. 70 పోలింగ్ కేంద్రాలలో కరెంట్ సదుపాయం లేదని వెంటనే వీటికి కరెంట్ కనెక్షన్ ఇవ్వాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికా రులకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తప్పకుండా 3 పిన్ సాకెట్ ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ కు స్లాబు, ఫ్లోరింగ్ తప్ప కుండా ఉండాలని పోలింగ్ కేంద్రా లకు పోలింగ్ కేంద్రం నెంబర్లు పెయింటింగ్ చేయించా లన్నారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. నియోజక వర్గాలలో ఈవీ ఎంల వినియోగంపై ప్రజలకు అవగాహన కార్యక్ర మాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణ సంబంధించి ప్రతి అంశాన్ని సంబంధిత అధికారులు సీరియస్ గా తీసుకొని పనులు చేపట్టాలని ఇందులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీఓలు రాయచోటి,మదనపల్లె, రాజంపేట, రంగ స్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, డీఈఓ పురు షోత్తం,తహశీల్దార్లు, పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు విషయంలో ప్రభుత్వం తీరు ముమ్మాటికి తప్పే

విశాలాంధ్ర -రాజంపేట: చంద్రబాబు అరెస్టు విషయంపై వైసీపీ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించక అరెస్టు చేయడం ముమ్మాటికి తప్పేనని,స్కిల్ డెవలప్మెంట్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి సెక్షన్ 17 ఏ అవినీతి నిరోధక చట్టం 1988 ఈ కేసుకు వర్తిస్తుందా లేదా అనేది న్యాయ మూర్తుల భిన్న అభిప్రాయాలను వెలిబుచ్చారని, తదుపరి చర్యల కోసం అత్యున్నత న్యాయమూర్తికి సీజేఐ నివేదించారని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తన క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. ఇందులో ఇద్దరు న్యాయమూర్తులలో సీనియర్ న్యాయమూర్తి చంద్రబాబు అరెస్ట్ నిబంధనల ప్రకారం జరగలేదని,ఇది చట్ట విరుద్ధమని అన్నారని అనగా వైసిపి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అవగాహన లేకుండా ప్రతిపక్ష నాయకుడు హోదా కలిగిన వ్యక్తిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా జగన్ మోహన్ రాజు అభివర్ణించారు. పూర్తి చట్టబద్ధత ఉన్నప్పుడు మాత్రమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాకాకుండా రాజకీ య కక్షతో అధికారం మదంతో చేసిన తప్పుడు ఆరోపణలనే ఈ కేసులో సంక్లిష్టత ఏర్పడిందన్నారు. వచ్చే రోజుల్లో సంక్లిష్టత తొలగిపోయి చంద్రబాబు కడిగిన ముత్యం బయ టికి వస్తారని జగన్ మో హన్ రాజు ఆకాంక్షించా రు. ఈకార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, కోటయ్య నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ పాల్గొన్నారు.

జన సమీకరణలో సత్తా చాటుకున్న కస్తూరి

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: తెలుగుదేశం పార్టీ పిలుస్తుం ది రా కదిలి రా అనే కార్యక్రమాన్ని బుధవారం తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రథసారథి డైనమిక్ లీడర్ కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేసుకుని అనం తరం మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాల యానికి తరలి వెళ్లారు. కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనా యకులు పారిశ్రామికవేత్త ముక్కా రూపానందరెడ్డి మరియు ఆయన అనుచర వర్గం తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపిలో చేరుతున్న శుభ సందర్భంగా కస్తూరి అధ్వర్యంలో వేలాది వాహ నాలలో తెలుగుదేశం పార్టీ సైనికులు తరలి వెళ్లారు. భారీ జన సమీకరణలో కస్తూరి విశ్వనాథనాయుడు తిరుగులేని సత్తా చాటుకున్నారు.

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : పూర్వ విద్యార్థుల కలయిక ప్రశంసనీయమని, ఇలాంటి కార్యక్రమాలు స్నేహభావం, ఐకమత్యం పెంపొందిస్తుం దని, ప్రయోజకులైన ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలని, మీతో పాటు విద్యనభ్యసించి అకాల మరణం చెందిన కుటుంబాలకు తోడుగా ఉండి భరోసా అందించాలని వక్తలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 34 ఏళ్ల తర్వాత కలిసిన నాటి విద్యార్థులు, నేటి మిత్రులు ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను నాటి విద్యార్థులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు 80-81 బ్యాచ్ పూర్వ విద్యార్థి డిఎస్పీ లక్ష్మీ నారాయణ, స్థానిక సిఐ పురుషోత్తమ రాజు, ఉపాధ్యాయులు కుల్లాయి రెడ్డి, నాగమునిరెడ్డి, నారా యణరెడ్డి, వెంకటరెడ్డి, బాలమ్మ, రాజారెడ్డి, సీని యర్ అసిస్టెంట్ భారతిలు పాల్గొని విలువైన సందేశా న్ని అందించారు. హాజరైన వారికి సుతనోత్సాహం అందించేలా పాటలు, నృత్యాలను నిర్వాహకులు ఏర్పాటు చేసి ఆకట్టుకున్నారు. పాల్గొన్న వారికి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గెట్ టుగెదర్ కోర్ కమిటీ సభ్యులు స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ, ఏపీ ఈఆర్సి ప్రాజెక్ట్ డైరెక్టర్ మోదుగుల లక్ష్మీనరసయ్య, ఎన్హెచ్ఏఐ 45 సివిల్ ఇంజినీర్ అరెం భాస్కర్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు ఎస్వీ రమణ, జైన్ డ్రిప్ ఇరిగేషన్ ఏజెన్సీ డీలర్ జ్యోతి సుబ్బారెడ్డి, పి.చెంగమ్మ, కె.వెంకట సుబ్బమ్మ లు, మామిడి బాబు, కత్తి చంద్రతో పాటు 40 మంది క్లాస్ మేట్స్ పాల్గొన్నారు.

వ్యాపారులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో పోలీ సులు సామాన్య వ్యాపారు లను, ప్రజలను ఇబ్బం దిలకు గురిచేయొద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఛైర్ పర్సన్ చాంబర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 2024 ఫిబ్రవరి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతున్న నేపథ్యంలో పోలీసు చర్యల వల్ల అసౌకర్యానికి గురికా కుండా ఉండాలంటే నగదు లావాదేవీలలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల కమిషన్ సమాయత్తమ వుతున్న సంగతి తెలిసిందే న్నారు. అందులో భాగంగా ఇటీవల పోలీసు తనిఖీలలో వ్యాపారులకు సంబంధించిన నగదును సీజ్ చేసి ఆదాయపు పన్ను శాఖ తిరుపతి వారికి పంపిన సంఘటనలు చూశామన్నారు. కావున ఎన్నికల సమయంలో నగదు లావాదేవీలలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి జాగ్రత్త వహించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేవలం ఖాతాల లావాదేవీలు జరుపుకుంటేనే ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు.

అమ్మవారి ఆలయానికి అక్షింతలు

విశాలాంధ్ర -సుండుపల్లె : మంగళ వాయిద్యాలు, భక్తుల రామనామ స్మరణ ల మధ్య అయోధ్య అక్షింతలను రామాలయం నుంచి అమ్మవారి ఆలయానికి తరలిం చారు. సండుపల్లె లోని వైశ్యా బజార్ నివాసులు బుదవారం బాలాజీ నగర్ రామాలయంలో వున్న అయోధ్య అక్షిం తలను తీసుకుని భక్తి శ్రద్ధలతో జై శ్రీరామ్ అంటూ రామ నామ స్మరణ చేస్తూ పీలేరు రోడ్డు లోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం లోకి తీసుకు వెళ్ళారు.అక్కడ నుంచి ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలను అందజేస్తామని భక్తులు తెలిపారు.

విజయవంతంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల కేంద్రం తిమ్మసముద్రం శివాలయం నందు సంఘసేవకులు రమేష్ కత్తి, డా. సయ్యద్ అహ్మద్ ల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 30 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని నిర్వాహకులు రమేష్ కత్తి, డా. సయ్యద్ అహ్మద్, లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముజీబుర్రహ్మాన్, రమేష్ కత్తి, వేణు కత్తి, ఈశ్వరయ్య కత్తి, వీణ కత్తి, అశోక్ కత్తి, ముబారక్, మన్సూర్, యోగేంద్ర, ఇంతియాజ్, నవీన్, ఆంజనేయులు, భార్గవ్, భరత్, పవన్, నారాయణ రెడ్డి, మరియు దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాత వార్తలకు ప్రతీక విశాలాంధ్ర: ఎమ్మెల్యే

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నిష్పక్షపాత వార్తలకు ప్రతీక విశాలాంధ్ర జాతీయ దినపత్రిక అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. బుధవారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్నం శెట్టి రమేష్ బాబు, ఎంపిటిసి పందేటి జనార్ధన్ రాజు, తొండం రాజేంద్ర, సింగ మాల రాజగోపాల్, కంపరాజు నాగేంద్రరాజు, రత్తయ్య, రామ్మూర్తి తదితరులు విశాలాంధ్ర పాత్రికేయులు వంకర సుబ్రమణ్యం ఆధ్వర్యంలో 2024 కు సంబంధించిన విశాలాంధ్ర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1952 నుండి విశాలాంధ్ర జాతీయ దినపత్రిక పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి కష్టాలకు నష్టాలకు ఓర్చుకొని కొనసాగడం గొప్ప విషయం అన్నారు. అన్ని ఒదుదుడుకులను తట్టుకుని 72 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదన్నారు. డిజిటల్ రంగంలో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సమకాలీన రాజకీయ విశ్లేషణలకు విశాలాంధ్ర జాతీయ దినపత్రిక ప్రత్యేక మన్నారు.

పూర్వ విద్యార్థులను కలుసుకోవడం సంతోషకరం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : పూర్వ విద్యార్థులైన 1989-90 బ్యాచ్‌కు చెందిన సహచర విద్యార్థులను కలుసుకోవడం సంతోషకరమని స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ అన్నారు. బుధవారం ఒంటిమిట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్వి రమణ మాట్లాడుతూ వీరందరినీ చూస్తుంటే నేను 33 ఏళ్ల వయసు తగ్గిందని వీరందరినీ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని ఇలాంటి సమ్మేళనం ప్రతి పూర్వ విద్యార్థులు జరుపుకొని గతాన్ని గుర్తుచేసుకోవాలని ఎంత డబ్బులు పెట్టినా ఇలాంటి ఆత్మీయ సంఘటనలు జరగవని ఈరోజు నాకు 1989-90 సంవత్సరం గుర్తుకు వస్తుందన్నారు. నా సహచర సోదరులను చూస్తుంటే మనసు పులకించిపోతోందని నా ఆనందానికి అవధులు లేవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వ విద్యార్థి డీఎస్పీ లక్ష్మీనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యఅతిథిగా వచ్చి ఒంటిమిట్ట సీఐ పురుషోత్తమరాజుకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

19న జరిగే బాబు సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర – కమలాపురం : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు. పర్యటన విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 19వ తేదీన స్థానిక సీఎస్ఐ చర్చి మైదానంలో టిడిపి పార్టీ ఆధ్వర్యంలో రా కదిలిరా కార్యక్రమానికి జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక భూమి పూజ కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. కమలాపురం నియోజకవర్గం తో పాటు జిల్లా నలుమూలల నుండి లక్షల పైగా కార్యకర్తలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈనెల 19వ తేదీన మూడు గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు సురేష్ నాయుడు మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి లింగారెడ్డి. యువ నాయకులు పుత్తా లక్ష్మిరెడ్డి. చైతన్య రెడ్డి జిల్లా మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా. నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి. దాదిరామయ్య, రైతు నిజాగవర్గ అధ్యక్షులు చాపాడు ప్రభాకర్ రెడ్డి మాజీ ఆరోగ్య కేంద్రం. జంపాల నరసింహారెడ్డి చిన్న సుబ్బారెడ్డి మల్లేష్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పునరుద్ఘాటించారు. పులివెందుల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ పరిధిలో బుధవారం ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్ట ణంలో సరికొత్త సాంకేతిక విధానంతో మార్కెట్‌యార్డు చేపట్టడం వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు లభించాయన్నారు. ప్రభుత్వం కూడా రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఆర్‌బికెల ద్వారా రైతులకు ఆశించిన ఫలితం లభిస్తుందన్నారు. అలాగే రైతు పెట్టుబడి, వైఎస్సార్ పంటల బీమా తదితర సంక్షేమ పథకాలు రైతులకు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమానస్థాయిలో ముఖ్యమంత్రి జగన్ లబ్ధిచేకూర్చారన్నారు. రాష్ట్రంలో అందరూ సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గోటూరు చిన్నప్ప, వైస్ ప్రెసిడెంటు సర్వోత్తమరెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో: తొండూరు మండ లం మడూరు గ్రామంలో నూతనం గా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్, గ్రామ సచివాలయ భవనాలను బుధవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విద్యుత్ ఉద్యోగుల అవసరార్థం రూపొందించిన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ఏపీ ఎలక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామలింగారెడ్డి, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బ్రహ్మానందరెడ్డిలు పిలుపు నిచ్చారు. బుధవారం నగరంలోని డివిజనల్ ఇంజనీర్ వారి కార్యాలయం ప్రాంగణంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమ జయప్రదం కోసం రూపొందిం చిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21/01/24 న కడప నగరంలోని జిల్లా పరిషత్ నందు డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని దీనిని జయప్రదం చేయాలని వారన్నారు. ప్రతి సంవత్సరం ఉద్యోగులు, కార్మికులకు చట్టాల పైన, విద్యుత్ యాజమాన్యాలు రూపొందిస్తున్న ఆర్డర్ల పైన, హక్కుల పైన అవగాహన కొరకు డైరీ నందు అనేకమైన అంశాలను రూపొందించడం జరుగుతున్నాదని వారన్నారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రాంతం నుండి ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతున్నదని ఇందులో భాగంగానే ఈసంవత్సరం కడప నందు ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని వారు వారన్నారు. విద్యుత్ రంగంలో కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా విద్యుత్ యాజ మాన్యంతో మరియు ప్రభుత్వం తో చర్చించి పరిష్కరిం చడంలో మా యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తున్నదని ఇది అందరికీ తెలిసిన విషయమేనని వారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సమస్యలు ఉద్యోగులకు ఎదుర య్యే పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయి ఇలాంటి సందర్భంలో మరింత చైతన్యవంతంతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నాదని వారు తెలియజేశారు. కావున ప్రతి ఉద్యోగి కార్మికుడు ఈనెల 21 న నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుచరిత, నవనీశ్వర్ రెడ్డి తదితరులు నాయకత్వం వహించారు.

సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్ లక్ష్యం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చూసుకుంటూ సమ భాగాలుగా అభివృద్ధి చేసిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఒంటిమిట్ట మండల వైసీపీ నాయకులు పోటూరు సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఆయన విశాలాం ధ్రతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీలకు సంబంధం లేకుండా కుల మతాలకు సంబంధం లేకుండా వర్గ వైషమ్యాలకు సంబంధం లేకుండా అర్హులైన వారికి ప్రతి ఒక్కరికీ ఇచ్చే విధంగా సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేసి వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి అర్హుల ఇండ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందే విధంగా తెచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని తిరిగి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జన్మభూమి కమిటీ చెప్పిన వారికే ట్రాక్టర్లు, అభివృద్ధి పథకాలు సంక్షేమ పథకాలు, పింఛన్లు ఇచ్చారని వారంతా టీడీపీ వారేనని ఆయన దుయ్యబట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పారదర్శకంగా అర్హతను బట్టి ఇచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మనం ఎన్నడూ చూడలేమని ఇప్పటికే సీఎం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పక్క రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయని ఈ దేశానికి జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శమని దేశ మేధావులంతా కితాబిచ్చారు. రాబోయే ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ నుంచి అమర్‌నాథ్‌రెడ్డిని రాజంపేట పార్లమెంటు మిధున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డికి కానుక ఇస్తామని ఆయన అన్నారు.

వెలిగల్లు ప్రాజెక్టు పార్కును పట్టించుకోరా? సిపిఐ

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని వెలిగల్లు ప్రాజెక్టు సమీపంలోనే పార్కును ఏమాత్రం పట్టించుకోలేదని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సీపీఐ నాయకులతో కలసి పార్కు పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పార్కుకు వచ్చేటువంటి సందర్శకులకు పార్కులో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు సందర్శకులు వందల సంఖ్యలో వస్తున్నప్పటికీ పార్కులో మరుగునీటితో ఈతకొలను, శిథిలావస్థకు చేరి ధ్వంసమైన పిల్లలు ఆడుకునే ఆటవస్తువులు, విరిగిన బల్లలు మరమ్మతులు చేయకపోవడం బాధాకరమన్నారు. కనీసం పార్క్ లో చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రతను పాటించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసన సభ్యులు స్పందించి వెలిగల్లు పార్కులో పరిశుభ్రతతో పాటు మంచి వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అబ్బవరం యుగంధర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పురం కృష్ణమూర్తి , ఏఐఎస్ఎఫ్ నాయకులు కార్తీక్ నాయక్, పాల్గొన్నారు.

టీడీపీ మహాసభల పరిశీలకునిగా భగవాన్ సహాయ రెడ్డి ఎంపిక

విశాలాంధ్ర -సుండుపల్లె : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో జరిగే రా కదలిరా మహా సభలను నియోజక వర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు విరివిగా పాల్గొని విజయ వంతం చేయాలని తెదేపా పార్లమెంటు ఉపా ధ్యక్షుడు భగవాన్ సహాయ రెడ్డి తెలిపారు. బుధవారం నెల్లూరు జిల్లా సూళ్లూరిపేటలో ఈనెల 19వ తేదీన జరిగే మహాసభకు, అలాగే అన్నమయ్య జిల్లా పీలేరులో ఈనెల 24వ తేదీన జరిగే మహా సభలకు పరిశీల కునిగా రాష్ట్ర నాయకులు ఆరిఫ్ భాష బుధ వారం నియమించినట్లు ఆయన తెలిపారు. మహాసభలకు పరిశీలకునిగా నియమించినం దుకు రాష్ట్ర అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-గాలివీడు: క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని మండల వైకాపా మైనార్టీ యువ నాయ కులు నిజాముద్దీన్ తెలిపారు. బుధవారం మండలం లోని అరవీడు గ్రామ పంచాయతీ ఎల్లంపల్లి వద్ద జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిథిగా ఆయన హాజర య్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుం దని ప్రతి ఒక్కరూ ప్రస్తుత జీవన విధానంలో క్రీడలు విధిగా చేసుకోవాలని, క్రీడాకారుల మధ్య స్నేహ భావం కూడా పెంపొందుతుందన్నారు. అనంతరం నగదు బహుమతి రూ. 5555/- రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శంకర్ నాయుడు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైద్యులపై దాడి అమానుషం-ఐఎంఏ ఆగ్రహం

విశాలాంధ్ర- పీలేరు: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఈ నెల 18న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిపై వైద్యానికి తీసుకు వచ్చిన రోగి సహాయకులు దాడి చేయడం అమానుష మని,దారుణమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఐఎంఏ అధ్యక్షులు చంద్రశేఖర్, సెక్రటరీ పవన్ కుమార్, ట్రెజరర్ ఈశ్వర సురేంద్రలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు తమ, తమ విధుల పట్ల విధులను నిర్వర్తిస్తుంటారని ఈ తరుణంలో ఈ నెల 15న రాత్రి పాయి జన్ తీసుకున్న పేషంట్ తో పాటు వచ్చిన రోగి సహాయకులు డ్యూటీలో ఉన్న వైద్యున్ని పనికిరాని అసభ్య పదజాలతో దూషించి వైద్య సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అందుబాటులో ఉన్న వైద్య పరికరాలతో దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. యుద్ధ ప్రాతి పదికన విధుల్లో ఉన్న వైద్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తక్షణమే పాయిజన్ తీసుకున్న రోగికి చికిత్సలు చేస్తుంటే రోగి సహాయకులు తమ ఇష్టం వచ్చినట్లు రెచ్చిపోయి ఇంకా త్వరగా చికిత్సలు అందించాల అనడం ఒక ఎత్తైతే, వైద్యులు రోగికి చేస్తున్న చికిత్స పట్ల వీరి అరుపులతో,దాడులతో బెంబేలెత్తి పోయారని అన్నారు.అంతేకాకుండా అక్కడ ఉన్న పరికరాలను ధ్వంసం చేశారని ఇటువంటి చర్యలకు ఐఎంఏ మాత్రం సహించదని ఈ దాడికి పాల్పడ్డ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారిని వెంటనే శిక్షించాలని ఇలాంటివి పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అల్టిమేటం చేసింది.

రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ రావు దాస్ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-మదనపల్లి : రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ సౌత్ ఇండియా అధ్యక్షులు గంపల గంగరాజు, రాష్ట్ర అధ్యక్షులు మేకల విజయ్ మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ టేకు పల్లి శ్రీనివాసులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బొగ్గిటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ రామదాసు నూతన కమిటీ ఏర్పాటు చేశారు.

నూతన కమిటి: జాతీయ ప్రధాన కార్యదర్శి మక్కినేని వేణుగోపాల్, కొత్త ఉడుము శంకర సౌత్ ఇండియా ప్రధాన కార్యదర్శి, సౌత్ ఇండియా యూత్ ప్రెసిడెంట్ వీరయ్య, సౌత్ ఇండియా జాయింట్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నం శ్రీరాములు, రాయలసీమ స్పోక్ పర్సన్ నందకుమార్, రాయలసీమ సెక్రెటరీ చెన్నం నాగరాజు, అన్నమయ్య జిల్లా యూత్ అధ్యక్షుడు శివకుమార్, అన్నమయ్య జిల్లా సెక్రెటరీ శశి కుమార్, అన్నమయ్య జిల్లా స్పోక్ పర్సన్ తలారి కృష్ణప్ప, మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు రాగి పిండి రమణ, నిమ్మనపల్లి మండల వైస్ ప్రెసిడెంట్ బాలే శ్రీనివాసులు , దేగల రామకృష్ణ వాల్మీకి కుల పెద్దలు, వాల్మీకి కుటుంబ సభ్యులు, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

విష జ్వరంతో విద్యార్థిని మృతి

విశాలాంధ్ర-రామసముద్రం : విష జ్వరంతో విద్యార్థిని మృతి చెందిన సంఘటన బుధవారం అన్నమయ్య జిల్లా రామసము ద్రం మండలంలో జరిగింది కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు మండలంలోని కురిజల పంచాయతీ దొడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణకు ముగ్గురు సంతానం విష్ణు ప్రియ మధుర రజిని గౌతమ్ నంద వీరిలో విష్ణు ప్రియ (14) కురిజల స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతుండగా అనారోగ్య కారణాలవల్ల పాఠశాలకు నిలిపివేశారు ఈ నేపథ్యంలో గడచిన వారం రోజుల నుండి తీవ్ర జ్వరం వచ్చింది చికిత్స నిమిత్తం పుంగనూరు మదనపల్లి లలో పలు ప్రైవేట్ వైద్యశాలలో చికిత్సలు చేయించారు ఫలితం లేకపోవడంతో మంగళవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు తమ కళ్ళముందే కన్న కూతురు కాటికి పోవడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు స్వగ్రామం దొడ్డిపల్లెలో మృతురాలికి అంత్యక్రియలు నిర్వహించారు.

రా.. కదలిరా.కార్యక్రమానికి గ్రామాల వారీగా తరలిరండి

టీడీపీ శ్రేణుల సర్వసభ్య సమావేశంలో జాతీయనేత నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: 24న పీలేరులో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి,ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు 2024ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యంగా రా.. కదలిరా. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బహిరంగ సభను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో టీడీపీశ్రేణులు, ముఖ్యంగా టీడీపీకార్యకర్తలుతరలిరావాలని,తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు మండల, గ్రామీణ ప్రాంత టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాలకు పిలుపు నిచ్చారు.ఆయన పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన క్షేత్ర స్థాయి,భూత్ స్థాయిలో తమకు అనుకూలంగా ఉన్న వాహనాల్లో పెద్దఎత్తున తరలి వచ్చి కార్యక్రమానికి విజయవంతం చేయాలన్నారు.అదేవిధంగా ఎస్సి, ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాల కార్పోరేషన్లను నిర్వీర్యం చేస్తూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాలను తూట్లు పొడిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గద్దె దింపడమే తెలుగుదేశం పార్ట్ లక్ష్యమని అన్నారు.అపద్దాలుచెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డిపై ప్రజలు నమ్మకం కోల్పోయారని అన్నారు.రాష్ట్రంలోఅన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, దుర్మార్గపు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ,రాష్ట్రంలో మళ్ళీ పూర్వవైభవం రావాలని అందుకుఅందరూ వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.

నల్లారి కిషోర్‌ను కలసిన వల్లిగట్ల రెడ్డెప్ప

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు టీడీపి పార్టీ ఆఫీసు లో టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, పుంగనూరు టీడీపి సీనియర్ నాయకుడు వల్లిగట్ల రెడ్డెప్ప కలిశారు. ఈ సందర్భంగా టీడీపీ గెలుపే లక్షంగా పెట్టుకొని జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారం తథ్యమని, ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడును చేస్తామని వల్లిగట్ల రెడ్డెప్ప జోస్యం పలికారు.

చంద్రబాబు సభా స్థలాన్నిపరిశీలించిన కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 24న చంద్రబాబు పీలేరు పర్యటన సందర్భంగా సభాస్థలిని, సభ ప్రాంగణాన్ని, పరిసర ప్రాంతాలను పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి ముఖ్య నేతలు, శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ టిడిపి జనసేన సంయుక్త కలయికలో నారా చంద్రబాబు నాయుడు పీలేరులో జరిగే బహిరంగ సభకు కార్యకర్తలకు ముఖ్యంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పీలేరు ఐ-టిడిపి,యువకులు,నల్లారి కిషోర్ అభిమానులు,జనసేన జన సైనికులు, ప్రతి ఒక్కరు సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. అంతే కాకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని దశ దిశ నిర్దేశం చేశారు. కిషోర్ కుమార్ రెడ్డి తో పాటు పీలేరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మిద్దె పైనుంచి పడి మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి : భవన నిర్మాణం పనులు చేస్తున్న ఓ మహిళ ప్రమాదవశాత్తుమిది మెట్లపై నుంచి కిందపడింది. బుధవారం మదనపల్లి పట్టణం లో జరిగిన ఘటనపై బాధితురాలు కుటుంబ సభ్యులు రెండవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. స్థానిక బికేపల్లి కాలనీలో కాపురం ఉంటున్న మల్లికార్జున భార్య రేణుకమ్మ (45) తన నూతన ఇంటి నిర్మాణం పనులు పనుల్లో ఉండగా, మధ్యాహ్నం మెట్లు దిగే సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్రంగా గాయపడి అపస్మారకస్థితికి చేరుకుంది. సహచరుల సాయంతో కుటుంబీకులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ఆమెకు మెరుగైన వైద్యం అందించారు. అయినా ఆమె ఆరోగ్యం కుదుట పడకపోవడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించడంతో కుటుంబీకులు వెంటనే ఆమెను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఘటన పై రెండవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.

భార్యపై భర్త కొడవలితో దాడి చేసి హత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి :భార్యపై భర్త కొడవలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన బుధవారం సాయం త్రం మదనపల్లిలో తీవ్ర కలకలం రేపింది. ఇందుకు సంబంధించి వివరాలు.. చౌడేపల్లికి చెందిన నగేష్ 8 ఏళ్ల క్రితం మదనపల్లి కొత్త ఇండ్లలో ఉంటున్న హేమలతను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. హేమలత మదనపల్లి పట్టణంలోని సిటీఎం రోడ్డు లోని ప్రసాద్ ఇఎన్ టి ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తుంది. ఆసుపత్రికి వచ్చి పోతున్న సమయంలో భార్య మరొకరితో మాట్లాడుతోందని అనుమానం పెంచుకున్న భర్త నగేష్ సంసారంలో చిచ్చు రేగింది. సజావుగా సాగిన వీరి సంసారంలో భార్యపై భర్త అనుమానం పెంచుకొని తరుసు గొడవలకు పడుతూ వస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం నగేష్ తన భార్య పని చేస్తున్న ఆసుపత్రి వద్దకు చేరుకుని అక్కడే కొడవలితో భార్యపై దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలు కేకలు విని స్థానికులు అడ్డుకున్నారు. అపసమారక స్థితికి చేరుకున్న బాధ్యతలని వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికితలు అందిస్తున్నారు. సమాచారం అందుకున్న మదనపల్లి డిఎస్పీకేసప్ప సిఐ వలి బసు, ఎస్సైలు వెంకటసుబ్బయ్య తదితరులు జిల్లా ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రురాలని పరిశీలించి ఘటన గల కారణాలపై ఆరా తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఘటనకు కారణమైన బాధితురాలు భర్త నగేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

మదనపల్లి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా జమున

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా జామున బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డా.మురళీధర్ ఇంచార్జి ప్రిన్సిపాల్ గా పనిచేసే వారు. రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా జామున బాధ్యతలు చేపట్టడంతో ఆయన ఇక్కడే ప్రొఫెసర్ గా కొనసాగనున్నారు. ఈ క్రమంలో నెల్లూరు వైద్య కళాశాలలో అనస్తీషియా ప్రొఫెసర్ గా పనిచేస్తున్న జామున పదోన్నతిపై మదనపల్లి మెడికల్ కళాశాల రెగ్గులర్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జమున మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలలో మేడికోలు, సిబ్బందిని కలుపుకుని వారి సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల

అధ్యక్ష కార్యదర్శులుగా పెంచలయ్య ఎస్‌పి ఖాదర్‌బాషా

విశాలాంధ్ర- గోపవరం : సిపిఐ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) గోపవరం మండల నూతన అధ్యక్షులుగా పెంచలయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌పి ఖాదర్ బాషాలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ ప్రకటించారు. పిపి కుంట నందు ఖాదర్ బాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ ఈ దేశంలో వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు అనేక భూ పోరాటాలు నిర్వహించి లక్షలాది కుటుంబాలకు సాగు భూమిని ఇంటి స్థలాన్ని సాధించిపెట్టిన ఘనత వ్యవసాయ కార్మిక సంఘం దేనని నూతనంగా ఎన్నికైనటువంటి సభ్యులు గోపవరం మండలంలోని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రజల హక్కులు సాధించడం కోసం నిరంతరం పనిచేయాలని వారు కోరారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనటువంటి ఎస్పీ ఖాదర్బాషా మాట్లాడుతూ నన్ను గుర్తించి కార్యదర్శిగా ఎన్నిక చేసినటువంటి సంఘ జిల్లా నాయకత్వానికి, సిపిఐ పార్టీ నాయకత్వానికి సహకరించిన మండల ప్రజలకు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈనాటి నుండి మండలంలోని పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి శక్తి వంచన లేకుండా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు తెలిపారు. వీరితో పాటు మరో 15 మందిని ఉపాధ్యక్షులుగా సహాయ కార్యదర్శులుగా సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య, వెంకటరమణ, లక్ష్మయ్య, రమేష్ రెడ్డి, హుస్సేనయ్యా, బెడుసుపల్లి శ్రీను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ఓటు వేస్తే రాష్ట్రం సర్వనాశనం

టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి ధ్వజం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఒక్కసారి ప్రజలు నమ్మి ఓట్లు వేస్తేనే, రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం అధోగతి పాలు చేసిందని, మరో మారు ఓట్లు వేస్తే, రాష్ట్రం సర్వనాశనం కావడం ఖాయమని టిడిపి కడప జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి ధ్వజమెత్తారు. టిడిపి జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే దశల వారీగా మద్యనిషేధం అమలు చేస్తానని చెప్పిన జగన్, మద్యాన్ని ఏరులై పారిస్తూ, ధరలు పెంచి విక్రయిస్తూ మద్యం రాయుళ్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం నీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గొంతు ఎత్తితే, అరెస్ట్ చేయడం జైలుకు పంపడం, ఈ ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనం అన్నారు. పేరుకే సంక్షేమ పథకాలని, పన్నులపై, పన్నులు వేసి పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని ఆయన ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై విరుచుకుపడ్డారు. ఈనెల 19న కమలాపురంలో చంద్రబాబు నిర్వహించే రా, కదలిరా బహిరంగ సభను జిల్లాలోనే నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, సుధాకర్ యాదవ్, కాసిం, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

సుగవాసి ప్రసాద్ బాబును కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర- రాయచోటి టౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం టీడీపీ నాయకులు రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంని మర్యాద పూర్వకంగా కలవడానికి వచ్చిన సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో విచ్చేసి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ నాయుడు, బాలకృష్ణ నాయుడు, రామకృష్ణ నాయుడు, రమణయ్య, వేణుగోపాల్ నాయుడు, శంకర్, విశ్వనాథం, మల్లికార్జున, చిన్న బాబు,ఎక్స్ వైస్ ఎంపీపీ రఫీ, శంకర్,శ్రీనివాసులు మాజీ ఎంపీటీసీ పాల్గొన్నారు.

నేటితో నెరవేరబోతున్న గడికోట ప్రజల కల

రూ.13.8 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జికి భూమి పూజ

విశాలాంధ్ర-వీరబల్లి : మండలంలోని గడికోట గ్రామ పంచాయతీలోని పెద్దూర్ వద్ద మాండవ్య నదిపై రూ.13.8 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించుటకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి, ఉభయ జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ మాజీ జస్టిస్ సివి నాగార్జున రెడ్డిలు భూమి పూజ నిర్వహించారు. వీరితోపాటు స్థానిక ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి రాజంపేట నియోజకవర్గపు వైసిపి నాయకులు గాలివీటి మదన్ రెడ్డి మండల యువ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డిలు పాల్గొనడం జరిగింది అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు నదిపై బ్రిడ్జి లేక వర్షాలు వస్తే చాలా ఇబ్బందులకు గురవుతూ ఉండేవారు నేటితో గడిగోట ప్రజల కల నెరవేరనట్లు అయింది నాగార్జున రెడ్డి తన సొంత ఊరు కావడంతో ఉన్నతస్థాయి అధికారులతో, రాజకీయ నాయకులతో చర్చించి పట్టుదలతో ఈ హై లెవెల్ బ్రిడ్జి ని తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలకు అనేకసార్లు బ్రిడ్జి నిర్మించాలని ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఆ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో నేటి జగనన్న పరిపాలనలో బ్రిడ్జి మంజూరు కావడం జరిగిందన్నారు. వెంటనే బ్రిడ్జి పనులు చేపట్టారు దీంతో గడికోట పంచాయతీ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేయడమే కాకుండా బ్రిడ్జి మంజూరుకు ప్రయత్నించిన స్థానిక నాయకులకు ముఖ్యమంత్రి కి అభినందనలు తెలిపారు. ఎన్నో ఏళ్ల కల నేటితో మాకు నెరవేరిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని సర్పంచులు ఎంపీటీసీలు మండలంలోని వైసీపీ నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు

విశాలాంధ్ర-రాయచోటి:గ్రామీణ ప్రాంతంలో క్రీడలు క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని రాయచోటి టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, టిటిడి బోర్డు మాజీ సభ్యులు రాయచోటి టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు. బుధవారం దుద్యాల గ్రామం పెద్ద జంగంపల్లిలో టిడిపి యువత ఆధ్వర్యంలో నిర్వహించిన టి10 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. టి 10 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విన్నర్స్ గా ఊరగాయగుట్ట పల్లి జట్టు గెలుపొందారు. రన్నర్స్ గా పెద్ద జంగంపల్లి జట్టు నిలిచింది . స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ మల్లు నర్సారెడ్డి దుద్యాల రమేష్ రెడ్డి సాదు జై చంద్ర రెడ్డి రవీంద్రారెడ్డి దుద్యాల సర్పంచ్ ఎద్దుల లక్ష్మీదేవి చిన్నప్ప మురికినాటి వెంకట సుబ్బారెడ్డి జంగం సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ హాజరయ్యారు. గ్రామస్తులు నాయకులకు శాలువా కప్పి సన్మానించారు .అనంతరం గెలుపొందిన విన్నర్స్ క్రీడాకారులకు జ్ఞాపకతో పాటు 30 వేల రూపాయలు నగదును అందజేశారు. రన్నర్స్ గా నిలిచిన క్రీడాకారులకు 15 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభ చాటుకునేందుకు ఇలాంటి టోర్నమెంటులు చక్కటి అవకాశం అన్నారు. క్రీడలతో మానసిక శారీరక ఉత్సాహం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి గ్రామస్తులు చిన్న వీరాస్వామి ,సహదేవ, శివప్రసాద్, ఆంజనేయులు,మనికంట, కేకే రమణయ్య, ప్రసాద్, సోమశేఖర్ పలువురు యువత తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - మైదుకూరు : 28 సంవత్సరాల స్నేహం మళ్లీ ఒకటే చోటికి చేరింది స్నేహితుల కుటుంబ సభ్యులతో పిల్లలతో వివిధ వృత్తుల ఉద్యోగ బాధ్యతలతో స్నేహాన్ని మర్చిపోకుండా స్నేహబంధం గుర్తు చేసింది. ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వందలాదిమంది పూర్వ విద్యార్థుల కుటుంబాలు ఒకచోట చేరడంతో సందడిగా మారిన వేడుక ఆత్మీయ పలకరింపులు ఆలింగణాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు మైదుకూరులోని ఎస్‌సిసి ఆర్ కళ్యాణ మండపంలో మైదుకూరు టెన్త్ క్లాస్ బ్యాచ్ ఆత్మీయుల అపూర్వ కలయిక ఆహ్వానం ఎంతో సంతోషంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో చదువుల తల్లి సరస్వతీ దేవికి దీప ప్రజ్వలన చేసిన మైదుకూరు జడ్పీ హైస్కూల్ ఉన్నత పాఠశాల, ఎస్ఎస్‌సి బ్యాచ్1995 -1996 బ్యాచ్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు తన అనుభవాలను పరిచయం చేసుకున్నారు. స్నేహ బంధమే మన స్నేహం అన్నట్లుగా ఉపాధ్యాయులకు సన్మానం చేసి గురు భక్తిని చాటుకోవడం జరిగింది.

60కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర- జమ్మలమడుగు : జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దముడియం మండలం పాలూరు గ్రామంలో భూపేష్ రెడ్డి 60 కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కుమ్మరి రమణ, వెంకటేష్, నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బోయ సుబ్బరాయుడు, నల్లబోతుల గురప్ప, పుల్లయ్య, బాల పెద్దన్న, రామ లక్ష్మయ్య, నారాయణ, ప్రతాప్, శ్రీను, బాల మునయ్య, చిన్న పుల్లయ్య, శ్రీనివాసుల రెడ్డి, రామిరెడ్డి, వెంకటరమణ, రామన్న, కదిరి లక్ష్మన్న, జంగం బ్రహ్మయ్య, రమణారెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితర కుటుంబాల వారు పార్టీలో చేరినారు. అనంతరం అంకాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి, అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,సైనికులు లాగా పనిచేసే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి నన్ను ఎమ్మెల్యేగా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రామణారెడ్డి, దేవగుడి యూత్,బాల సుబ్బారెడ్డి, రామ సుబ్బారెడ్డి, పుసు లూరు రామిరెడ్డి, హుస్సేన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, సుధీర్ రెడ్డి, బాబుల్ రెడ్డి, బ్రహ్మయ్య, సుధాకర్, శ్రీను, నాగార్జున రెడ్డి, భాస్కర్ రెడ్డి, కుమారస్వామి రెడ్డి, పో రెడ్డి భాస్కర్ రెడ్డి, ముక్క రామ పుల్లారెడ్డి, కాజల్ రాజశేఖర్ రెడ్డి, చిట్టెపు వెంకట సుబ్బారెడ్డి, మధు, శంకర్, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, మరియు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

మృతిచెందిన సర్పంచ్, వార్డ్ మెంబర్‌కు

ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: సోమిరెడ్డిపల్లె పంచాయతీ సర్పంచ్ సోమిరెడ్డిపల్లె రామయ్య మంగళవారం అనారోగ్యంతో బెంగుళూరులో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి మృతదేహానికి నివాళులు అర్పించారు. సోమిరెడ్డిపల్లె వార్డ్ మెంబర్ ఎల్లటూరి శేఖర్ రెడ్డి గుండె పోటుతో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి పార్థీవదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్ రామయ్య ఆర్మీలో పనిచేసి పదవి విరమణ పొంది సోమిరెడ్డిపల్లె సర్పంచ్‌గా వైకాపా తరపున గెలిచి పార్టీకోసం కృషి చేశారని అన్నారు. చనిపోయిన పేద కుటుంబాలకు వచ్చే జీతంలోనే వారికి ఆర్థికసహాయం అందించేవారని అలాంటి వ్యక్తి మన మధ్యలేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. వారి కుటుంబానికి వైకాపా అండగా ఉంటుందన్నారు.

ఆలయానికి రూ.25 వేలు విరాళం

విశాలాంధ్ర - రాజంపేట: ఇడిమడకల గిరిపతి నాలుగవ వర్ధంతిని పురస్కరిం చుకుని ఆయన తనయుడు సాయి శ్రీనివాస్ బుధవారం పట్టణ పరిధిలోని ఉదయగిరి యల్లమ్మ ఆలయానికి రూ 25 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉదయగిరి ఎల్లమ్మ దేవస్థానం అభివృద్ధి కొరకు ఇడిమడకల గిరిపతి ఎంతగానో శ్రమించారని, కోశాధికారిగా కూడా సేవలందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆయన తనయుడు సాయి శ్రీనివాస్ ఉన్నత ఉద్యోగంలో ఉంటూ జనసేన పార్టీ ఐటి శాఖలో బాధ్యతలు నిర్వర్తిస్తూ తండ్రి బాటలోనే ఆయన కూడా నడుస్తూ మన్నారు ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించడం ఆనందదాయకమని అన్నారు. సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ఆయనకు ఎల్లమ్మ ఆలయం మీద ఉన్న మమకారం కొద్దీ ఈ విరాళం అందజేయడం జరిగిందని, భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మడి చిన్నయ్య, నారదాసు రామచంద్ర య్య, ఇడిమడకల చంద్రశేఖర్, ప్రభాకర్, రామకృష్ణ, సాయి, సుప్పు, లియా, పూజారి రవి, రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి విమానాశ్రమంలో మోడీకి స్వాగతం పలికిన పోతుగుంట

విశాలాంధ్ర రాజంపేట: మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టపర్తి దగ్గర పాల సముద్రంలో నాసిన్ దేశం గర్వించదగ్గ సంస్థను ప్రారంభిం చడానికి పుట్టపర్తి వచ్చిన సందర్భంగా పుట్టపర్తి విమానాశ్ర యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి స్వాగతం పలకడం జరిగిందనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు బుధవారం వక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఐపీఎస్ లకు హైదరాబాదు లోని సర్దార్ వల్లభాయ్ అకాడమీ ద్వారా దేశంలో సెలెక్ట్ అయిన వారందరికీ ట్రైనిం గ్ ఎలా ఇస్తున్నారో అలాగే ఐ ఆర్ ఎస్ ఇండియన్ రెవిన్యూ సర్వీస్ లో దేశ వ్యాప్తంగా సెలెక్ట్ అయిన వారందరికి కూడా మన రాష్ట్రం లోని ఈ నేషన్ సంస్థలు అందరికీ ట్రైనింగ్ ఇచ్చే గొప్ప సంస్థని అన్నారు. అటువంటి సంస్థ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో సుమారు 500 కోట్ల పైచిలుకుతో, 500 ఎకరాల్లో సంస్థను నిర్మించడం ఈ రాష్ట్ర అభివృద్ధి పట్ల మోడీకి ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ప్రతివక్కరి పేరు, యోగక్షేమాలు, బాధ్యతలను స్వయంగా అడిగి తెలుసుకున్నారన్నారు.

సురక్ష శిబిరాలు పేదలకు వరం : చైర్మన్ హర్షవర్ధన్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా భావించి నిర్వహి స్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాలు పేదలకు ఉపకరిస్తున్నాయని మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలోని అర్బన్ ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం నిర్వహించిన సురక్ష శిబిరాన్ని ఆయన పరిశీలించారు. చైర్మన్ మాట్లాడు తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోం దని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. శిబిరంలో అర్బన్ వైద్యశాల వైద్య లు డా.శ్రీనాథ్‌రెడ్డి, ప్రత్యేక వైద్యులు డా. శ్రీవిద్య, డా. మహేష్ పాల్గొని వైద్యసేవలందించగా కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి,మూడవ వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కృష్ణదేవరాయుల తరహాలో చంద్రబాబు పాలన: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: త్వరలో శ్రీకృష్ణదేవరాయుల తరహాలో చంద్రబాబు పాలన చూడబోతున్నామని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో శ్రీకృష్ణదేవరాయుల జయంతిని పురస్కరించుకుని స్థానిక పూలంగళ్ల సమీపంలోని దేవరాయుల విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు లేదా మూడు నెలల్లో టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టనుందన్నారు. చంద్రబాబు పాలనలో రాయలసీమ రతనాల సీమగా మారుతుం దన్నారు. మాజీ సీఎం చంద్రబాబు కూడా గతంలో ఇక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో గోదావరి జలాలను తీసుకురావడమే జీవిత లక్ష్యమన్నారు. కనుక అటు కృష్ణాజలాలు ఇటు గోదావరి జలాలు వస్తే రాయలసీమ రతనాలసీమగా మారుతుందని వెల్లడించారు. ప్రజలం దరూ కూడా చంద్రబాబు పాలన కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారని, వారి ఆకాంక్ష అతి త్వరలో నెరవేరుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం సిరిబండి రస్తా గురించి మాట్లాడు తూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎత్తును మరింత తగ్గిస్తామన్నారు. సిరిబండి రస్తా విషయమై వివాదాలు నెలకొన్న నేపధ్యంలో ప్రజలతో పాటు తాము కూడా తమ పార్టీ తరుపున పోరాడమన్నారు. దీంతో అధికారులు ఓ మెట్టు దిగి కొంత వరకు తగ్గించారన్నారు. టీడీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఎత్తు విషయమై పునరాలోచించి ప్రజల ఆమోదయోగ్యమ మేరకు సవరిస్తామని బిటెక్ రవి వెల్లడించారు. కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.

సైకో పోవాలి..సైకిల్ రావాలి

చంద్రబాబు సభను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సైకో పోవాలి..సైకిల్ రావాలని తెదేపా నాయకులు వినతి చేశారు. ఈ నెల 19న నియోజకవర్గ కేంద్రమైన కమలాపురంలో రా..కదలి రా.. పేరుతో నిర్వహిస్తున్న చంద్రబాబు సభను జయప్ర దం చేయాలని తెదేపా నియోజకవర్గ పరిశీలకులు రామ కృష్ణ, మండల పరిశీలకులు గాజుల ఆదెన్న పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రేణులతో సమావేశమైన పరిశీలకులు అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రా..కదలిరా.. పేరుతో నిర్వహిస్తున్న చంద్రబాబు సభలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని వారు గుర్తుచేశారు. ముఖ్యమంత్రి జగన్ విధ్వంస పాలన, వైఫల్యాలు, వైకాపా నాయకుల అవినీతి అంశాలు ప్రజలు గుర్తించి మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రైతు పాసు పుస్తకాలపై జగన్ బొమ్మ ఎందుకని వారు ప్రశ్నించా రు. అక్రమార్కుల పాలనలో రాష్ట్రం అవస్థల్లో ఉందని రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని ప్రజలే విముక్తి చేయాలని వారు కోరారు. ప్రజలు మార్పు కోరుకుంటున్న నేపథ్యంలో తెదేపా విజయం నల్లేరుపై నడకేనన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం నుండి భూపేష్ విజయం తథ్యమన్నారు. తెదేపా మొదటి విడత ప్రకటించనున్న అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో భూపేష్ పేరు మొదటి వరుసలో ఉంటుం దన్నారు. ఈమారు ఈ నియోజకవర్గం నుండి తెదేపాను గెలిపించి అధినేత చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలని ఇందుకోసం ఈ రెండు మాసాలు పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ శ్రమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల పర్యవేక్ష కులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, మండల బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి, పట్టణ బాధ్యులు ఎస్.సంజీవ రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్కా స్థావరాలపై దాడులు

రూ.44వేల నగదు స్వాధీనం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో బుధవారం మట్కా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు మట్కా నిర్వాహ కులతో పాటు రూ.44,180ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ చాంద్ బాషా మీడియాకు వివరించారు. ఆ వివరాలిలావున్నాయి. రాబడిన సమాచారం మేరకు మట్కా స్థావరాలపై దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో మట్కా స్లిప్‌ల తో పాటు నిర్వాహకులను అరెస్టు చేశామన్నారు. మట్కా స్థావరా లపై సమాచారం అందిస్తే తప్పక చర్యలు తీసుకుంటా మని సీఐ ఈ సందర్భంగా వెల్లడించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. కావున ఈ విషయంలో ప్రజలు సహకరించాలని కోరారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సహకారం అందిస్తాం: సర్పంచు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో సామాజిక సేవలు అందించేందుకు విచ్చేసిన ఎస్ఎన్ఎస్ వాలంటీర్లకు అన్ని విధాలా సహకారం అందిస్తా మని సర్పంచు అంకాలమ్మ తెలిపారు. గ్రామంలో పులివెందుల ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రత్యేక శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇప్పట్ల గ్రామాన్ని ఫుడ్‌టెక్నాలజీ వారు దత్తత తీసుకోవడం అభినందనీయ మన్నారు. పచ్చదనం-పరిశుభ్రత ఉన్నప్పుడే మానవాళి మనుగడ సాధ్యమన్నారు. అందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పునరుద్ఘాటిం చారు. గ్రామ సచివాలయ సంక్షేమ సహాయకులు సుధీర్, మహిళా పోలీస్ కవిత, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజులు మాట్లాడుతూ వాలంటీర్ల స్వచ్ఛంద సేవల వల్ల గ్రామం పురోభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఇప్పట్ల గ్రామాన్ని దత్తత తీసుకుని గ్రామానికి సామాజిక సేవలందించడం గొప్ప విషయమన్నారు. ఎమ్ఏస్ బేగ్ మాట్లాడుతూ వాలంటీర్లు గ్రామస్తులతో కలిసి వారి వంతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. కాగా తొలిరోజు వాలంటీర్లు గ్రామ సమస్యలు, వారి జీవన విధానం మీద సర్వే నిర్వహించారు. కార్యక్రమ అధికారి నజ్మా మాట్లాడుతూ వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపడుతారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, కుమారి పావనదీప్తి డాక్టర్ రాజశేఖర్, సుబ్బారెడ్డి, నాల్గో సంవత్సరం చదువుతున్న వాలంటీర్లు పాల్గొన్నారు.

లూయిా బ్రెయిలీ విగ్రహం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో లిపి ప్రదాత లూయిా బ్రెయిలీ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డికి వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మోడల్ సిటీ తరహాలో రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పరుగులు తీయిస్తున్న నేపధ్యంలో బ్రెయిలీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే భావి తరాలకు అంధులకు చేసిన సేవలు అందరూ గుర్తుంచుకుంటా రన్నారు. అంతేకాకుండా వారిలో సేవాతత్పరతను పెంపొందించుకుని ఆస్కారం ఉందన్నారు. ఇందుకు మనోహర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సంయుక్త కార్యదర్శి సునీల్, కార్యవర్గ సభ్యులు చంద్ర ఓబులరెడ్డి, బాబు, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యం: తులసిరెడ్డి

విశాలాంధ్ర- వేంపల్లె: రానున్న ఎన్నిక ల్లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్య మని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొ న్నారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు చూస్తే కాంగ్రెస్‌కు సాను కూల వాతావరణం కనిపిస్తోం దన్నారు. వైనాట్ కాంగ్రెస్ పులివెందుల అన్న నినాదంతో ముందుకు వెళ్తామ న్నారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు టీడీపీ, వైసీపీ, జనసేనపార్టీలు బిజెపి చేతిలో కీలుబొమ్మలన్నారు. విభజన అంశాలు ఇంత వరకు ఏ ఒక్కటి నెరవేరలే దన్నారు. విభజన అనంతరం అధికారం చేపట్టిన టీడీపీ ఇప్పుడు వైసీపీలు విభజన అంశాలను నెరవేర్చ డంలో వైఫల్యం చెందాయన్నారు. ఆ మూడు పార్టీల అసమర్థత వల్ల రాష్ట్రానికి ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణ బాధ్యత, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేకప్యాకేజీ, కడపకు ఉక్కు పరి శ్రమ, దుగరాజ పట్నం ఓడరేవు వీటితో పాటు మరిన్ని అంశాలు నెరవేరక పోవడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పదేళ్లు వెనక్కి వెళ్లిం దన్నారు. అప్పట్లో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చివుంటే విభజన అంశాలు పూర్తిస్థాయిలో నెరవేరేవన్నా రు. కాంగ్రెస్‌తోనే విభజన అంశాలు సాధ్యమని, ఈ విషయం ప్రజలకు తెలిపిపోయిం దన్నారు. రా ష్ట్రం, దేశం లో కాంగ్రెస్ పార్టీకి అను కూల పవనాలు వీస్తున్నా యన్నా రు. కావున ప్రజలు కూడా ఒక్కసారి ఆలో చించి కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని ఆయన కోరారు.